క్లుప్తంగా

నేడు క్రోసూరులో సమీక్ష సమావేశం

క్రోసూరు: ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఉదయం 9.30 గంటలకు క్రోసూరు వైఎస్సార్‌సీపీ కార్యాలయానికి హాజరై సామాజిక సాధికార బస్సు యాత్ర ఏర్పాట్లపై పార్టీ మండల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. అదేవిధంగా దొడ్లేరులో నూతనంగా నిర్మిస్తున్న రాజుపాలెం నుంచి అమరావతి ఆర్ అండ్ బీ రోడ్డు పనులు ప్రారంభిస్తారు.

లంకెలకూరపాడులో ఫ్యామిలీ డాక్టర్



లంకెలకూరపాడు(ముప్పాళ్ళ): మండలంలోని లంకెలకూరపాడు గ్రామంలో ఫ్యామిలీడాక్టర్ కార్యక్రమం మంగళవారం జరిగింది. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు పీ రమాదేవి పాల్గొని 122 మందికి వైద్యసేవలందించారు. 50 మందికి బీపీ పరీక్షలు, 19 మందికి సాధారణ వైద్య సేవలు, 53 మందికి షుగర్ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను అందించారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ మంచానికే పరిమితమైన వారి ఇళ్లకు వెళ్లి అవసరమైన వారికి వైద్యసేవలందించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ బీ మణితేజ, ఎంపీహెచ్‌ఏ కరిముల్లా, డీఈఓ రవితేజ, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు జీవననైపుణ్యాలపై అవగాహన



దొడ్లేరు(క్రోసూరు): దొడ్లేరు జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు మంగళవారం అమరావతి, గుడ్‌షెపర్డ్స్ కాన్వెంట్స్ ఆధ్వర్యంలో జీవననైపుణ్యాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ సుపీరియర్ డైరెక్టర్ సిస్టర్ విన్నరసి పాల్గొని మాట్లాడుతూ బాలలు జీవితంలో ఎదగటానికి మంచి ఆలోచనలతో, ఉన్నతమైన భావాలతో ముందుకు వెళ్లటానికి జీవననైపుణ్యాలు అవసరమని అన్నారు. రిసోర్సుపర్సన్ తిరుపతిరావు మాట్లాడుతూ బాలలకు థింకింగ్ స్కిల్స్, సోషల్‌స్కిల్స్, ఎమోషనల్ స్కిల్స్, డెసిషన్ మేకింగ్ ప్రధానంగా తెలిసి ఉండాలన్నారు. మంచి నిర్ణయాలు తీసుకుని జీవితంలో ఎదురయ్యే పలు సమస్యలను చక్కగా పరిష్కరించుకోవాలన్నారు.బాలలు మంచి మనోవికాసంతో ప్రతినిత్యం కొత్తగా అవగాహనలు, ఆలోచనలతో ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ దయానా, రిసోర్సుపర్సన్ దిలీప్ కుమార్, చిల్కా బాబూరావు, కవిత, లలితకుమారి, బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థులకు చేయూత

అచ్చంపేట: బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా స్థానిక కస్తూర్బా బాలికల విద్యాలయంలో హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజమండ్రికి చెందిన ఆర్ అప్పారావు, శ్రీదేవి దంపతుల ఆర్థిక సహకారంతో నిరుపేద విద్యార్థులకు మంగళవారం చలికోట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోత్స్న మాట్లాడుతూ చలికాలం ప్రారంభంలో చలికోట్లు ఇవ్వడం ఎంతో ఉపయోగకరమన్నారు. కార్యక్రమంలో గుంటూరుకు చెందిన యాసిస్ ఫెర్టిలిటీ క్లినికల్ వైద్యులు డాక్టర్ ఫర్వీన్, మేనేజర్ నిర్మల, హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లి బాబు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

మామిడి తోటలను పరిశీలించిన ఉద్యాన అధికారి



రాజుపాలెం: పండ్ల తోటలకు డిప్ ఇరిగేషన్ ఏర్పాటు చేసుకుంటే మొక్కలకు నీళ్లు అందుబాటులో ఉంటాయని ఉద్యాన అధికారి డి.నవీన్ తెలిపారు. మండలంలోని అనుపాలెం గ్రామ సమీపంలోని మామిడి తోటలను ఉద్యాన అధికారి మంగళవారం పరిశీలించారు. రైతులకు యాజమాన్య పద్ధతులను వివరించారు. తోటలకు పెట్టే నీటిని పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఆయన వెంట ఉద్యాన సహాయకుడు రమేష్, రైతు సూర్యనారాయణ పాల్గొన్నారు.

నేత్రాల పట్ల అప్రమత్తత అవసరం

సత్తెనపల్లి: నేత్రాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సత్తెనపల్లి రూరల్ సీఐ పీ ప్రేమయ్య అన్నారు. ఎల్‌వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల ఆధ్వర్యంలో పట్టణంలోని 16వ వార్డు చెంచు కాలనీలో మంగళవారం పేదలకు ఉచితంగా నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అన్ని అవయవాల కన్నా కళ్ళు ముఖ్యమైనవని, కనుక ప్రతి ఒక్కరూ నేత్రాల పట్ల కనీస జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎల్‌వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల సిబ్బంది నేత్ర పరీక్షలు నిర్వహించి 62 మందికి కళ్ళజోళ్ళు అందించారు. కార్యక్రమంలో ఎల్‌వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల ఇన్‌చార్జ్ సత్యనారాయణ, చర్చి ఫాదర్ పి.విజయ్ కుమార్, 16వ వార్డు మాజీ కౌన్సిలర్ నందిగం ఆదాం, ఫ్రెండ్స్ సోషల్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు తోట ఆంజనేయులు, తదితరులు ఉన్నారు.

సాగు భూములపై గిరిపుత్రులకు సర్వహక్కులు

- ఎమ్మెల్యే నంబూరు శంకరరావు చొరవతో మూడు దశాబ్దాల కల సాకారం
- గత నాలుగేళ్లలో 150 మందికిపైగా గిరిపుత్రులకు హక్కుపత్రాల పంపిణీ
- సంతోషం వ్యక్తం చేస్తున్న గిరిజన రైతులు



ఎమ్మెల్యే శంకరరావు, ఫారెస్ట్ అధికారుల నుంచి అటవీ భూ హక్కు పాసుపుస్తకాలు తీసుకున్న గిరిజన రైతులు

అచ్చంపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో నిరుపేద గిరిజన రైతులకు అటవీహక్కుల చట్టం వరంగా మారింది. కొండలు, గుట్టలు, చెట్లు, చేమలు, ముళ్లపొదలున్న భూములను ఇంటిల్లిపాది కష్టపడి సేద్యానికి అనుకూలంగా చదునుచేసుకుని మూడు, నాలుగు దశాబ్దాలుగా అనుభవిస్తున్న వారికి ఎట్టకేలకు మోక్షం కలిగింది. అటవీహక్కుల చట్టాన్ని అనుసరించి అటవీశాఖాధికారుల ద్వారా ఎలాంటి ఆటంకాలు లేకుండా వారు సేద్యం చేసుకుంటున్న భూములపై సర్వహక్కులను కల్పించారు. సాగుచేసుకుంటున్న భూములపై హక్కులు రావడంతో రైతులంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గత నాలుగేళ్ల కాలంలో సుమారు 150 మందికిపైగా గిరిజన రైతులకు భూ హక్కుదారుల పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఇటీవల కొండూరు, పెదపాలెం, తాడువాయి గ్రామాలకు చెందిన 31 మంది గిరిపుత్రులకు సాగు భూములపై స్వేచ్ఛను కల్పించారు. అచ్చంపేట మండలంలోని కొండూరు, పెదపాలెం, తాడువాయి తదితర గ్రామాలకు చెందిన ఎస్టీ రైతులు (సుగాలి, ఎరుకుల) తమకు సమీపంలోని అడవులలో ఒక్కొక్కరు ఎకరం నుంచి ఎకరంన్నర వరకు అటవీ భూములను సేద్యానికి అనుకూలంగా మార్చుకుని, ఆ భూములనే నమ్ముకుని సుమారు 30 నుంచి 40 సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు. అయితే ఆ భూములపై ఎలాంటి హక్కులు లేకపోవడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అనుభవించలేకపోతున్నారు. బ్యాంకుల ద్వారా రుణాలు పొందలేకపోతున్నారు.

గోడు వినిపించుకోని గత పాలకులు..

తాము అనుభవిస్తున్న భూములపై హక్కులు కల్పించమని గత ప్రభుత్వాల కాలంలో పాలకులకు ఎన్నో సార్లు మొరపెట్టుకున్నా ఎన్నికల సమయంలో హామీలు గుప్పించారే తప్ప ఆ తరువాత తమ వంక చూడలేదని గిరిజన రైతు కుటుంబాలు వాపోయాయి. గత 30 సంవత్సరాలుగా అందని ద్రాక్షలా ఉన్న తమ ఆశలు ఎప్పటికైనా నెరవేరక పోతాయా అని ఎదురుచూడటం తప్ప ఏమిచేయలేని నిస్సాహాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న తరుణంగా ఎమ్మెల్యే శంకరరావు రూపంలో తమ కలలు సాకారం అయ్యాయని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఎమ్మెల్యే శంకరరావు చొరవతో కల సాకార..

తాము ఎదురుచూస్తున్న క్షణాలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో, ఎమ్మెల్యే శంకరరావు చొరవతో సాకారం కావడం చాలా ఆనందాన్నిస్తుందన్నారు. అటవీ శాఖాధికారులతో సంప్రదించిన ఎమ్మెల్యే అటవీ హక్కుల చట్టాన్ని అనుసరించి భూములపై సర్వహక్కులు కల్పిస్తూ హక్కు పత్రాలను ఇప్పించారన్నారు. ఇకపై తమకు ప్రభుత్వ సంక్షేమ పథకాలతోపాటు, సేద్యం చేసుకునేందుకు బ్యాంకుల ద్వారా రుణాలు పొందే అవకాశం లభించిందంటున్నారు. తమ జీవితాలలో వెలుగులు నింపిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి తామంతా ఎంతో రుణపడి ఉంటామంటున్నారు. నిరుపేదల కష్టాలు తెలుసుకుని పరిష్కరించే జగన్ లాంటి వారే పరిపాలనకు అర్హులని, మళ్లీ మళ్లీ వారే ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకుంటున్నారు.

మంచి రోజులొచ్చాయి..



నేను కొండూరు అటవిలో ఎకరంన్నర విస్తీర్ణాన్ని బాగుచేసుకుని గత 30 సంవత్సరాలుగా జీవిస్తున్నాను. అయితే ఆ భూమిపై ఎలాంటి హక్కులేదు. తరచూ అటవీ అధికారుల నుంచి సమస్యలెదురయ్యేవి. అయినా భరించి ఆ భూమినే నమ్ముకుని సేద్యం చేసుకుంటూ వచ్చే ఫలసాయంతో జీవిస్తున్నాం. ఇన్ని రోజులకు ఆ భూమిపై హక్కు రావడం చాలా సంతోషంగా ఉంది. సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటాం.

– కుంభా శ్రీను, ఎస్టీ రైతు, కొండూరు

కాళ్లరిగేలా తిరిగినా ఎవ్వరూ పట్టించుకోలేదు..



కష్టపడి భూములను బాగుచేసుకున్నాం .. ఈ భూములు తప్పితే మాకు వేరే ఆస్తులు లేవు. భూములపై హక్కులు కల్పించమని కాళ్లరిగేలా అధికారులు, పాలకుల చుట్టూ తిరిగాం. అయినా ఏ ఒక్కరూ కనికరించలేదు. మేము అడగకుండానే ఎమ్మెల్యే మావద్దకు వచ్చి మీరు వ్యవసాయం చేసుకుంటున్న భూములు మీ సొంతమయ్యేలా చూస్తామన్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ అటవీ హక్కుల చట్టం ప్రకారం అధికారుల నుంచి మాకు గిరిజన భూ హక్కు పుస్తకాలను ఇప్పించారు.

– మాలావతు తలశమ్మభాయ్, మహిళారైతు, కొండూరు

9న గోళ్ళపాడులో వై ఏపీ నీడ్స్ జగన్

ముప్పాళ్ళ: మండలంలోని గోళ్ళపాడు గ్రామంలో ఈ నెల 9వ తేదీన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరుగుతుందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నక్కా శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలో సంక్షేమ బోర్డు ఆవిష్కరణ, అనంతరం రాత్రి బస, వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరణ, ఇంటింట ప్రచారం కార్యక్రమాలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో మండలస్థాయి ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు తప్పనిసరిగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

నేడు సచివాలయాలు, రైతు భరోసాకేంద్రాలు ప్రారంభం

నకరికల్లు: మండలంలోని చాగల్లు, నకరికల్లు, చల్లగుండ్ల గ్రామాలలో గ్రామ సచివాలయాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు బుధవారం ప్రారంభించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి మంగళవారం తెలిపారు. చాగల్లు, నకరికల్లు గ్రామాలలో గ్రామ సచివాలయాలు, రైతుభరోసాకేంద్రాలు, చల్లగుండ్ల గ్రామంలో గ్రామ సచివాలయం, విలేజ్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రాలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రారంభోత్సవానికి రాష్ట్ర జలవనకుల శాఖామాత్యులు అంబటి రాంబాబు, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వర రెడ్డి హాజరవుతారని అన్నారు. కార్యక్రమానికి పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు హాజరుకావాలని కోరారు.

సామాజిక సాధికార బస్సు యాత్రను జయప్రదం చేయండి



సమీక్షాసమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తదితరులు

అమరావతి/పెదకూరపాడు : రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక సాధికార బస్సుయాత్రను పెదకూరపాడు నియోజకవర్గంలో విజయవంతం చేయాలని పెదకూరపాడు శాసనసభ్యుడు నంబూరు శంకరరావు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పంచాయతీరాజ్ అతిథిగృహంలో మండల పరిధిలోని అన్ని గ్రామాల నాయకులు, ముఖ్యకార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షాసమావేశంలో ఆయన మాట్లాడుతూ బస్సు యాత్రలో భాగంగా అమరావతిలో ఈనెల 10వ తేది సాయంత్రం నిర్వహించే బహిరంగసభకు ప్రజలు భారీగా తరలి రావాలన్నారు. నాయకులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో వ్యవహరించి బస్సు యాత్రను జయప్రదం చేయాలన్నారు. సభకు వచ్చే వారందరికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయటంతో పాటు భోజన సదుపాయం ఏర్పాటు చేస్తున్నామన్నారు. అమరావతిలో 10వ తేదీన జరిగే బహిరంగసభకు సుమారు 25 వేల మంది హాజరవుతారని అంచనా వేసి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు, జీడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కోట హరిబాబు, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు షేక్ హష్మీ, మాజీ ఎంపీపీ వెంపా జ్వాలాలక్ష్మీనరసింహారావు, నిమ్మా విజయసాగర్ బాబు, చిలకా సాంబయ్య, గ్రామ సర్పంచ్ పి.రాజేశ్వరిలతో పాటు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షలో వైద్యసిబ్బంది సేవలు అభినందనీయం

పీహెచ్‌సీ డాక్టర్ రమాదేవి



ఆరోగ్యవిస్తరణాధికారికి బహుమతి అందిస్తున్న పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ రమాదేవి

క్రోసూరు: మండలంలో ఇటీవల జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల్లో వైద్య అధికారులు, సిబ్బంది అందించిన సేవలు అభినందనీయమని, వారి కృషి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడిందని పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ రమాదేవి మంగళవారం అన్నారు. పీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆమె మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో క్రోసూరు పీహెచ్‌సీ వైద్యులు, అధికారులు, సిబ్బంది ఇదే స్ఫూర్తితో అగ్రగామిగా ఉండాలని కోరారు. కోవిడ్ సమయంలో వైద్య ఉద్యోగులు ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని ఆమె కొనియాడారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలో పనిచేస్తున్న వైద్యులకు, ఆరోగ్య కార్యకర్తలకు, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లకు, ఆశా వర్కర్లు, సూపర్‌వైజర్లకు జ్ఞాపికలు అందజేశారు. ఆరోగ్య విస్తరణాధికారి శిఖాశ్యాంసన్ మాట్లాడుతూ వైద్యాధికారి స్వయంగా వైద్యుల, అధికారుల, సిబ్బంది కృషిని కొనియాడినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలఅంకమ్మబాయి, డాక్టర్ సిరిచందన, డాక్టర్ మహ్మద్‌సాద్, సీనియర్ అసిస్టెంట్ బాషా, సీహెచ్‌వో సాంబశివరావు, శివుడు, ప్రభావతి, జ్యోతి, ఆరోగ్యకార్యకర్తలు కామేశ్వరి, సరస్వతి, రాజేశ్వరి, లావణ్య, అనుపమ కోటేశ్వరి, మిడ్‌లెవల్ హెల్త్ ప్రొవైడర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

అచ్చంపేట: స్థానిక డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఏపీ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్, గుంటూరు వారి ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా స్థాయి అండర్-19 రెజ్లింగ్(కుస్తీ) పోటీలు బాలురకు, బాలికలకు వేరువేరుగా జరిగాయి. ప్రతిభ కనబరచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపికచేశారు. బాలికల విభాగంలో బాపట్లకు చెందిన పి.భూమిక, కె.సుమలత, పి.సౌమ్య, వీపీసౌత్‌కు చెందిన డి.గౌతమి, కె.భ్యూల, ఎల్.బంగారీలు ఎంపికయ్యారు. బాలుర గ్రీకో ఫ్రీస్టైల్ విభాగంలో అచ్చంపేటకు చెందిన కె.లాలునాయక్, ఎస్.వంశి, బి.విజయబాబు, బి.సాగర్‌లు ఎంపికయ్యారు. గ్రీకో రామన్ విభాగంలో అచ్చంపేటకు చెందిన కె.కిరణ్‌కుమార్, బి.మహేంద్ర, జి.ఇస్సాకు, కె.ప్రభాకర్, బి.అద్భుతకుమార్, నరసరావుపేటకు చెందిన వై.మల్లిఖార్జున, అచ్చంపేటకు చెందిన షేక్ రబ్బానిలు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 11, 12, 13 తేదీలలో కృష్ణా జిల్లా, నున్నలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారు. పోటీలను కళాశాల ప్రిన్సిపాల్ టి.అరుణ్‌కుమార్ ప్రారంభించగా, పాఠశాల పీడీ గుడిపూడి భూషణం అంపైర్‌గా వ్యవహరించారు. కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన పలు పాఠశాలల విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి వైఎస్సార్ బీమా అందజేత



సత్తెనపల్లి: పట్టణంలోని 6వ వార్డుకు చెందిన మాగం రాజు (43) కొద్దిరోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందాడు. మృతుని కుటుంబానికి వైఎస్సార్ బీమాలో భాగంగా మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు మృతుని భార్య నాగేశ్వరికి వైఎస్సార్ సీపీ నాయకుడు సదనం హరి చేతుల మీదుగా మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సచివాలయ అధికారి రెహమాన్, వైఎస్సార్ సీపీ నాయకులు ఏసుబాబు, కృపారావు, చంటి తదితరులు ఉన్నారు.

జూపూడి అంకమ్మతల్లి తిరునాళ్లలో పాల్గొన్న ఎమ్మెల్యే

అమరావతి: మండలపరిధిలోని జూపూడి గ్రామంలో కొలువైన అంకమ్మతల్లి అమ్మవారికి మంగళవారం నిర్వహించిన కొలుపులు ఉత్సవంలో పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకరరావు అమ్మవారికి ప్రత్యేకపూజలు చేసి అనంతరం మాట్లాడుతూ అమ్మవారి కృపతో పెదకూరపాడు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు భవిరిశెట్టి హనుమంతరావు, షేక్ హష్మీ, జెట్టి నాగరాజు, పున్నారావులతో పాటు కార్యకర్తలు నాయకులు అభిమానులు, భక్తులు పాల్గొన్నారు.

గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



సత్తెనపల్లి: ఎన్నికల కమిషన్, పల్నాడు జిల్లా కలెక్టర్, పల్నాడు జిల్లా ఎన్నికల అధికారి వారి ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలోని రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయంలో సత్తెనపల్లి నియోజకవర్గంలోని గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో, నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి బీఎల్ఎన్ రాజకుమారి ఎస్ఎస్ఆర్-2024లో భాగంగా గత నెల 27న ప్రచురించబడిన ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు, సూచనలు కోరారు. నియోజకవర్గ స్థాయిలో గత పబ్లికేషన్ నుంచి ఇప్పటి వరకు చేర్చబడిన, తొలగింపబడిన, సవరింపబడిన ఓటర్ల వివరాలు తెలియచేశారు. జీరో డోర్ నంబర్లు ,పదికన్నా ఎక్కువ మంది ఓటర్లు కలిగిన డోర్ నంబర్లు, 100 సంవత్సరాలు వయస్సు పైబడిన ఓటర్ల వివరాలు, సవరణలు చేయుటకు తగు చర్యలు తీసుకోనబడినవని వివరించారు. ఈ వారం చేయబడిన దరఖాస్తుల వివరాలు తెలియజేసి సూచనలు, సలహాలను స్వీకరించారు. సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని పట్టణం, నాలుగు మండలాల ఏఈఆర్వోలు, సిబ్బంది ఉన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు బారికేడ్ల అందజేత



అచ్చంపేట: అచ్చంపేట మెయిన్‌రోడ్డుపై ట్రాఫిక్‌ని నియంత్రించేందుకు స్నేహహస్తాలు ఫౌండేషన్ వారు మంగళవారం ఎస్ఐ సీహెచ్ మణికృష్ణకు రూ.50 వేలు విలువచేసే 5 బారికేడ్లు, బస్సులకోసం వేచి ఉండేందుకు రెండు సిమెంట్ బల్లలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మణికృష్ణ మాట్లాడుతూ స్నేహహస్తాలు ఫౌండేషన్ విద్యాభివృద్ధికి ఎంతో కృషిచేస్తున్నారని, దానితోపాటు సమాజ శ్రేయస్సును కాంక్షిస్తూ అనేక సేవా కార్యక్రమాలను చేపట్టారని చెప్పారు. అందులో భాగంగానే ప్రమాదాలను నివారించి, ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు అడిగిన వెంటనే బారికేడ్లు విరాళంగా ఇచ్చారన్నారు. ప్రయాణికులు బస్సులకోసం వేచి ఉండేందుకు గాను రెండు సిమెంట్ బల్లలను కూడా ఇచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో స్నేహహస్తాలు కమిటీ డైరెక్టర్ శివరామకృష్ణ, మన్నెం భద్రయ్య, కో ఆర్డినేటర్ తాయి కరిముల్లాబాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

‘వై ఏపీ నీడ్స్ జగన్’ కార్యక్రమం...ప్రతిష్టాత్మకం

- ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో బాధ్యతాయుతంగా పని చేయండి
- గోళ్లపాడులో జరిగే కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలి
- రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు



మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలనే కార్యక్రమం ప్రతిష్టాత్మకమని, ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో బాధ్యతగా పనిచేయాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో ముప్పాళ్ళ మండల నాయకులతో మంగళవారం జరిగిన సమీక్ష, సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమావేశానికి ముప్పాళ్ళ మండల పార్టీ అధ్యక్షుడు నక్కా శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీన సాయంత్రం ముప్పాళ్ళ మండల పరిధిలోని గోళ్ళపాడు గ్రామంలో జరిగే ‘వై ఏపీ నీడ్స్ జగన్’ కార్యక్రమంలో క్షేత్రస్థాయి నుంచి మండల స్థాయి వరకు ప్రజాప్రతినిధులు, నాయకులు, వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల బాధ్యులు, సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. సంక్షేమ బోర్డు ఆవిష్కరణ, రాత్రి బస, మరుసటి రోజు జెండా ఆవిష్కరణ, ఇంటింటికి ప్రచారాన్ని సమష్టిగా సమన్వయంతో విజయవంతం చేయాలని సూచించారు. పార్టీ నియోజకవర్గ నాయకుడు పక్కాల సూరిబాబు మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సంస్కరణలతో కూడిన పరిపాలన అందిస్తున్నారన్నారు. ఈ సంస్కరణల ఫలాలు పేదలకు తిరిగి మళ్లీ అందాలంటే ముఖ్యమంత్రిగా జగనన్న కొనసాగాలని, ఈ విధంగా ప్రజలను మనమందరం కలిసి చైతన్యం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఎంజీఆర్ లింగారెడ్డి, జెసీఎస్ మండల ఇన్‌చార్జ్ రెండెద్దుల వెంకటేశ్వర రెడ్డి, బాసులింగారెడ్డి, రాజుపాలెం మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, సాయిరెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, సచివాలయాల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్య రంగాలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

- ప్రతి కుటుంబం యొక్క ఆరోగ్య సంరక్షణే లక్ష్యం
- జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు
- 11,12 వార్డుల ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం



పట్టణంలోని వెంగళరెడ్డి నగర్‌లో మందులకిట్ పంపిణీ చేస్తున్న మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: విద్య, వైద్య రంగాలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పట్టణంలోని 11,12 వార్డుల ప్రజలకు వెంగళరెడ్డినగర్‌లో మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత కల్పించేలా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు పనిచేస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందన్నారు. అనేక సంస్కరణలతో ప్రజలకు చేరువైందని వివరించారు. వైద్య రంగంలో జగనన్న ఆరోగ్య సురక్ష చరిత్రాత్మకమన్నారు. చాలామందికి తమ శరీరంలో ఏ ఏ రుగ్మతలు ఉన్నాయో తెలియదని, రక్త పరీక్షలు చేస్తేనే కొన్ని రుగ్మతలు బయట పడతాయన్నారు. బీపీ, షుగర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులు వంశపారం పర్య వ్యాధులన్నారు. ప్రతి శిబిరంలో ఇద్దరు పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్లతో పాటు గైనిక్, పీడియాట్రిక్స్, జనరల్ మెడిసిన్, ఇతర స్పెషాలిటీల నుంచి ఇద్దరు చొప్పున మొత్తంగా నలుగురు వైద్యులు అందుబాటులో ఉంటున్నారన్నారు. ఉచితంగా పరీక్షలు, మందులు ప్రతి క్యాంపులో 14 రకాల వైద్య పరీక్షలతో పాటు 172 రకాల మందులను అందుబాటులో ఉంచారన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఈ స్థాయిలో నేరుగా వైద్య శిబిరాలను నిర్వహించలేదని, ప్రజలకు ఆర్థిక భారం తగ్గించేలా స్పెషలిస్టు వైద్య సేవలు గడప వద్దకే రావటం స్ఫూర్తి దాయకమన్నారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ ఎం అనూష, డాక్టర్ జి.ధర్మసింగ్ శాస్త్రి, డాక్టర్ సుమిత్రా, డాక్టర్ అక్షయ, డాక్టర్ పీ సుబ్బారావులు 611 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఇద్దరికి మలేరియా, 14 మందికి ఈసీజీ, 167 మందికి రక్త శాతం, 184 మందికి ర్యాండమ్ బ్లడ్ షుగర్ పరీక్షలను నిర్వహించారు. 8 మందిని మెరుగైన వైద్యం కోసం రిఫర్ చేశారు. 56 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించి 27 మందికి వైఎస్సార్ కంటి వెలుగు పథకం కింద కళ్లజోళ్లు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషకాహార ప్రదర్శన చేపట్టారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ నాయకుడు పక్కాల సూరిబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు షేక్ నాగుర్‌మీరాన్, రమావత్ కోటేశ్వరరావు నాయక్, కౌన్సిలర్ లోక కళ్యాణి, వైఎస్సార్ సీపీ పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ మౌలాలి, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు అచ్యుత శివ ప్రసాద్, నాయకులు లోక మాధవ్, బండి మల్లిఖార్జున రెడ్డి, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, వలంటీర్లు ఉన్నారు.

మృతురాలు కుటుంబానికి వైఎస్సార్ బీమా చెక్కు అందజేత



బీమా చెక్కు అందజేస్తున్న సర్పంచ్, సచివాలయ సిబ్బంది

అచ్చంపేట: మండలంలోని ఓర్వకల్లు గ్రామానికి చెందిన ఊరే లక్ష్మి(40)మొదడు సంబంధిత వ్యాధితో సోమవారం సాయంత్రం మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ సచివాలయ సిబ్బంది ఆమెకు వైఎస్సార్ బీమా కింద లక్ష రూపాయలు మంజూరు చేశా రు. మట్టి ఖర్చులకు రూ.10వేలు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొలకలూరి పేరయ్య మాట్లాడుతూ మృతి చెందిన వెంటనే విషయం తెలుసుకుని కుటుంబాన్ని ఆదుకోవడం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకే సాధ్యపడుతుందని చెప్పారు. గతంలో ఎన్నడూ ఈ విధంగా జరగలేదన్నారు. బీమా వల్ల చనిపోయినవారి కుటుంబానికి ఆర్థిక స్వావలంబన కలుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో పూల వెంకటేశ్వర్లు, ఉప్పు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.